

# మాటీలు

మనుష్యుని ఆశకు అంతం లేదు. దేనికైనా మొదలుఅని తుదిఅని వున్నది. కాని ఆశకు తుది లేదు. పెద్దపెద్దఋషీశ్వరులనుకూడా యిది వదల లేదు. ఆఆశ నెరవేరేదే కాని నెరవేరంది కాని, సకలమూ పరిత్యజించి ఆశాపాశాలు వదలి అడవులలో ముక్కుమూసుకొని తపస్సు చేసుకుంటూ 'నిష్కాములము' అనిపించుకునేవారికికూడా ఆశ వుండనే వుంది. లేదంటారా? అంటారు; కాని, వారు తపస్సు చేసేది దేనికి? ముక్తికోసము! ముక్తే వారికి ప్రతిఫలం. ముక్తి అందరికీ దొరుకుతుందా? ఏమో. దొరకేవారికి దొరుకుతుంది. లేనివారికి లేదు. కాని ఈఅందరికీ ఆఆశమాత్రం పీడిస్తూ వుంటుంది. దేవాదిదేవతలకైన తప్పింది కాదు. కాబట్టి ఆశ అందరికీ సామాన్యమే. ఆశలన్నీ తీరుతాయా? మన ఆశలన్నీ - కోర్కెలన్నీ - తీరేవైతే మనము మానవుల మెందుకవుతాము? అమరులమే అవుదుము. దేవతలకూ మనకూ భేదమే వుండదు.

చూడండి - ఇప్పటి కారుమాసములనుంచీ మా యింట్లో పెద్దపోరు. 'మాటీలు' చేయించిపెట్టమని వక్కటే పోరు. ఈవూళ్లో అదొక్క కొత్త 'ఫ్యాషన్' బయలుదేరింది. కాని, యీ 'మాటీ' లంటే యేమిటా అని అనుకున్నాను. 'అదేమిటి?'అని అడిగాను. 'అది వక బంగారునగ. చెవులదగ్గర పైవెంట్రుకలకు తగిలించేది. పుష్యరాగాలు, కెంపులు, రవ్వలు, చెక్కివుంటారు'అని మాఆవిడ చెప్పింది. కాని, ఫలానిది అని నాకు తెలిసింది కాదు. కాని, మళ్లీ "అదెట్లా వుంటుంది?"అని అడగడానికి నామూషి. నే నడగలేదు. తెనుగునిఘంటువులన్నీ తిరగేశాను. 'మాటీలు' అని పేరున్ననగ వకటైనా నాకెక్కడా కనిపించలేదు. అప్పటికి 'సరే' అన్నాను. ఊరుకున్నాను.

కొన్నాళ్లు గడచినవి. లాహోరులోని వక పెద్ద ఔషధాలయం 'క్యాటలాగ్' వకటి నేను చూడడం తటస్థించింది. అందులో ఔషధాల పేర్లూ, ధరలూ, అవి యేయేరోగులకు వాడేది అన్నీ వ్రాశాడు. ఆ వరుసలో "బాలవినాశక తైల" అని వక ప్రకటన చూచినాను. గుండెలు గుభిల్లుమన్నవి నాకు. ఇదేమా అని చదివినాను. నాకే నవ్వువచ్చింది. అది హిందీభాష "బాల్" అంటే వెంట్రుకలు; ఉచ్చారణ "బాల్ వినాశక్ తైల్" అని; వ్రాయడం మాత్రం "బాలవినాశక తైల"అని. అప్పుడు నాకా అవుమగం దేనికో తెలిసిపోయింది. నాకా భాష వచ్చును కాబట్టి సరిపోయింది. హిందీభాష రాని వాళ్లే మనుకుంటారు?

అప్పుడు ఈమాటీలుకూడా అటువంటిదే అయి వుండవచ్చు ననుకున్నాను. ఆనిమిషంలో స్ఫురించింది: ఇది అరవభాష. "మాట్టు" అంటే "తగిలించు" అని అర్థం. ఇప్పుడు మనదేశంలో అరవ కమసాలీలు నిండివున్నారు. వాళ్లీవస్తువును మళ్లీ స్థాపించి కొత్త పేరు పెట్టి మనదేశంలో వ్యాపింపజేస్తున్నారు. దీనికి తెలుగుపే రేమేనా వుందా, లేదా?

వకనాడు నే నాఫీసుకు పోతుంటే చెన్నపట్ణం రత్నాచారి నాకు తోవలో కనబడ్డాడు. వాణ్ణి అడిగినాను 'మాటీలు' అంటే నేమని. వాడొకజత తెచ్చి చూపాడు. అది చంపసరం! దీనికి అరవంపే రేమన్నాను. వాడు 'మయిర్ మాట్టీ' అన్నాడు. అంటే "వెంట్రు

అరవపదం మాటీ లంటారు. అంతే, తేడా. పాతకాల పవి అన్నీ యెట్లా మోటుఅయినవో చూడు. మళ్లీ ఆ మోటైనవగలే క్రొత్తషోళ్లతో తిరిగీ వెలుస్తాయి చూడు. ఇప్పుడు నాగరంకూడా మోటు! అదేనాగరం యింకో



"ఇదిగో మాటీలు తెచ్చా" నని చెబుతూ నాచేతి కిచ్చింది! చూచాను.

కట్టేరుతో వెలిస్తే 'ఈనాటిరకం'-(Fashion of the day). ఇంక నాలుగురోజులు పోతే చీరలు మోటు అయి లంగాలు బయలుదేరుతవి చూడు—' అని యీ విధంగా ఉపన్యాసం సాగించాను.

"చాల్లేండి యీఉపన్యాసం" అని మొహం చిట్లించుకుంది.

"పోనీ, నా కెందుకుగాని, యిదెవ్వరిది?" అని అడిగాను.

"ప్రక్కవీధిలోని అప్పయ్యగారి కోడలిది." అన్నది.

"ఎంత అవుతుంది?"

"ఏది? ఇదా? ఇదైతే రెండువందలరూపై—"

"అమ్మయ్యో! కొంప ముంచావే—"

"నా కింతధరది కావాలె నన్నానా?"

"ఆఁ- మరి యెంత అవుతుందో సుమారుగా!"

"దాని కేమి ఎంతట్లో అంటే అంతట్లోనే అవుతుంది. పిండికొద్దీ రొట్టె. అయినా మనం మాటిమాటికీ చేయించబోతామా - ఇంకా కావలసింది అంతా కొనబోతామా—"

ఇది మామూలుమాట! ఏది కావాలె నన్నా, "మనం మాటిమాటికీ కొనబోతామా- చేయించబోతామా ఏదో వకసారి చేయించేది. కొంచెం మంచిదే కొంటే యేమి? ఇంక నాలుగో అయిదో యెక్కువ అవుతుంది" అనేవాదన.

"అయితే మనం కొనాలె నంటే యెంత అవుతుందో?" అని అడిగాను.

ఆ- ఎంత అవుతుంది? వాళ్లు రెండువందలరూపాయికి చేయించారుకదా—"

"వాళ్ల సంగతి మన కెందుకు? వాళ్ల కేమి-ఆ తాతకు వక్కకాని వక్కకొడుకు- ఆవక్కకొడుక్కి వక్కడే కొడుకు పైగా లక్షాధిపతులు!—"

"మనకు తగినట్లే మనం కొందా" మన్నది.

"ఎంతకయితే అవుతుంది?"

"నూట—"

"నూటతొంభైతొమ్మిదే?"

"కాదు అన్నిటికీ అడ్డుమాటలే— నేను చెప్పను. నా కక్కర లేదు."

"లేదు లేదు. అలిగితే నెట్లా? అలిగితే సొమ్ము వస్తుందా? నవ్వుతూ అడగాలె: నవ్వుతూ చేయించుకోవాలె: నవ్వుతూ ధరించుకోవాలె."

"అన్నిటికీ మీరు నన్ను ఎగతాళి చేయాలె—"

"లేదు చేయను చెప్పు."

"నూటయాభై-అరవై అయితే చాలు"

"చాలునా!" అన్నాను ఆశ్చర్యంతో.

"నవ్వులాటా?" అన్నది కించిత్కోపంతో.

"నూటయాభై ఎక్కడినుంచి తెద్దాం? సేవింగ్సు బ్యాంకులోనుంచి తీయాలిసిందే!"

"నా ప్రాణముపోయినా సేవింగ్స్ బ్యాంకునుంచి దమ్మిడీతీయను."

ఇక్కడ వక్కమాట చెప్పాలిసివుంది. మా ఆవిడ సంసారం బహుతమాషాగా జరిపేది. మితవ్యయంలో ఆవిడకుసాటి వారు లేరనవచ్చు. మాయింటికివచ్చేవారు మా కాఫీలు, ఫలాహారాలూ, ఆడంబరాలన్నీ చూచి మాతో కూడా తినీ, తాగీ, మళ్లీ మమ్మల్ని 'దుబారా' మనుష్యు లనేవాళ్లు. నేనైతే అవుతానేమోగాని మా ఆవిడ దుబారా కాదు. అల్లని పీనాసీ కాదు. అవసరమైన వాటికే కర్చుపెట్టేది. నెలాఖరుకు అయినరూపాయలు సేవింగ్స్‌బ్యాంకికి పంపేది. ఈసంగతి నాకు మొన్నమొన్ననే తెలిసింది. అందువల్ల "బ్యాంకిలోనుంచి తీయాలిసిందే" అన్నాను నేను.

"అది వల్లకా"దన్నది.

"తీయకపోతే నీ మాటేలాగ?" అన్నాను.

"దాని కొక మార్గం చెప్పనా?" అన్నది.

"చెప్పు" అన్నాను.

"ఈ నెల జీతంలో ముప్పైరూపాయలు మిగిల్దాం—"

"తక్కినవి?"

"చెబుతాగా! తక్కిన నూటయిరవై పన్నెండు నెలలు పడేసి"

"ఆపది మిగిలే దెట్లా? కర్చు తగ్గించాలె—"


"ఏది తగ్గిద్దాం? ముందుగా కాఫీ సిగరెట్లు—"

"నాకే వచ్చింది? ముందుగా కాఫీ సిగరెట్లు, తర్వాత భోజనం—"

"ఇప్పటికీ పరిహాసమేనా? ఏదీ తగ్గించ నక్కర లేదు. కాని, రూపాయకి పద్నాలుగణాలేగా—"

"ఏగవర్నమెంట్లో? బ్రిటిష్‌గవర్నమెంటువారు పదారణాలేర్పరిచారు—పద్నాలుగణాల గవర్నమెంటు—"





"ఇదె 'హాలోంగవర్నమెంట్' " అని అంటూ రుక్మిణి మేమున్న చోటికి వచ్చింది.

కలకు తగిలించేవి" అని అర్థం. ఆఅరవంపేరే 'మయిర్' తీశేసి 'మాటీలు' చేశారు మనవారు. ఇదే కావలసింది మా ఆవిడకు. ఇంతకూ 'చంపసరం' అనే చక్కని తెనుగుపేరుండగా 'మాటీ'లని యెందుకు అనవలెనో నాకు తోచడం లేదు. మన తెలుగుభాష యింకా యేయేవికారాలకు లోపడుతుందోకదా! చంపసరం పాతకాలపు నగ- ప్రాత పేరు! పాతవన్నీ మోటు! ఇప్పుడదే క్రొత్త పేరుతో కొంచెం నాజూకురూపంతో వెలిసింది. వెలుస్తూవుంది!

ఈ మాటీలకోసమే మాయింట్లో రోజూ పోరు. మాఆవిడకు మాటీలమీద ఆశ! నాకుమాత్రం ఆశ లేదనుకున్నారా? నేనూ వుప్పూకారంతినే మనుష్యుణ్ణే. నాకూ గొప్పగొప్ప ఆశలు పీడిస్తూనే వున్నవి. ఈ గుమాస్తాగిరిలోనుంచి వక్కసారిగా యేడిప్యూటీకలెక్టరో - యేహుజూర్ శిరస్తాదారో-కావాలె. ఎనిమిది పది వందలు నెల జీతం కావాలె. పెద్దబంగళాలో కాపరముండాలె. గుమాస్తాలు, చాకర్లూ, నౌకర్లూ, దాసీలు చేతిక్రింద దండిగా వుండాలె. ఇంటిముందర పూలతోట వుండాలె. సాయంత్రం నందనవనవిహారం - రాత్రిళ్లు మేడమీద వెన్నెలలో షికారు. ఈలాంటి వింకా యెన్నో ఆశలు నాకు! కాని, యివి తీరే దెట్లా? 'దరిద్రాణాం మనోరథః'- మరి ఇవే గొంతెమ్మకోరికలు!

నాకోర్కెలు - నాఆశలూ- అట్లుండనీండి. కాని మాఆవిడకోర్కె తీర్చవలసిన బాధ్యత నాలో వుండిపోయింది. అయితే వకటి. తీర్చడానికి నాకు శక్తి వున్నదా లేదా అని ఆలోచన. ఇంకొకటి: మాఆవిడ యేదైనా కావాలెనని అడిగితే అప్పటికప్పుడే తీర్చడం నా కిష్టం కాదు. ఆవస్తువుమీద ఆవిడ కెంతఆపేక్ష వుందో పరీక్షించాలె. అడగటంతోటే తీర్చేస్తే త్వరలోనే దానిమీద ఆశ తీరిపోతుంది. త్వరలోనే వెగటు అవుతుంది. ఆత్వరలోనే దీనిమీదిమక్కువ పోయి మఱొక్క-దానిమీద మనసు తగులుతుంది. కావాలె-కావాలె- కావాలె-నని యెంతో మక్కువపడ్డమీదట కొనిపెడితే మక్కువ కొంతకాల ముంటుంది. ఆనందం కొంతకాల ముంటుంది. అందుకనే కోర్కెలు వెంటనే తీర్చేవాణ్ని కాను. అట్లని బొత్తిగామానేస్తానని కాదుసుమండీ! నా అలవాటుచొప్పున అడిగినప్పుడెల్లా సరే ననేవాణ్ణి.

ఆ నెలజీతాలు వచ్చేరోజు సమీపిస్తున్నది. సాయంత్రం "ఈ నెలైనా నాకు మాటీలు కొనిపెట్టరూ?" అని అడిగింది. ప్రతిమాసమూ మా కిదే సమయం. ఆవిడ అడగనూ-నేను సరే అనడమూ. జీతాలు రావడంతోటే "ఇదుగో ఈ ముప్పైరూపాయలు ఇన్స్యూరెన్సుకంపెనీకి కట్టాలె, ఈమిగిలినదానిలో కాపరం జరగాలె. నీయిష్టం" అనేవాణ్ని. జీతం ఆవిడచేతి కిచ్చేవాణ్ని. ఆవిడమ ల్రేమి చేస్తుంది? చిన్నపిల్లా? తెలివితక్కువదా? మాకు పెండ్లి అయి పదేండ్లు కడచినవి. ఈపదేండ్లనుంచీ కాపరంచేస్తున్న ఆవిడకు నాసంగతి తెలీదు?

మొదట నేను ముప్పైరూపాయలజీతంలో చేరాను. క్రమక్రమంగా యిప్పుడు అరవైరూపాయలయ్యేటప్పటికి ప్రళయం అయింది. నావిద్యకు నా కింక యింతకంటె యెక్కువ కాబోదు. ఒక్కవేళ అద్భుతం దేమో ననుకుంటే ఈ కలియుగం మునగాలె. ఈ అరవైలో మూడు మాసములకొకసారి ఇన్స్యూరెన్సు కట్టాలె. బీదపిల్లవాడి కొకడికి చదువుజీతంలో రెండురూపాయలు. వచ్చేబ్రాహ్మలకి యేదో చేతిలోవున్నది దానధర్మం చేయాలె. ఇంటి అద్దె; అప్పుడప్పుడు ఆఫీసుకు బండి. రోజూ రెండుపూటలూ కాఫీ ఫలాహారం: కాపరం భార్యకునగలు. నేనాఫీసుకు పోయేవాణ్ని; అనువైన బట్టలుండాలెనా? ఆవిడకు చీరలు. ఇన్ని కావాలె. ఎట్లా జరిపేవాడ్నో పరమాత్మునికే యెరుక! కాలం చూడబోతే మహాకష్టకాలం. అన్నివస్తువులూ ధరలు పెరిగిపోయినవి. ఏది లేకపోయి నా సంసారం గడవదు. అందువల్ల ఆ నెలజీతం చేతపడడంతోటే ఈఖర్చులన్నీ లెక్కవేసుకుని చూచింది. మొహం చిట్లించుకుంది. ఏమో గొణుక్కుంది. సణుక్కుంది సరిపోయింది.

ఆ నెల గడచిపోయింది. తిరిగీ నెలజీతాలు వచ్చే రోజులు వచ్చినవి. మా ఆవిడ పల్లవి సాగించింది. "ఈ నెలైనా కొనిపెడ్తారా మాటీలు. తమాషా చూడండీ తమాషా అందమూ—దురదృష్ట మందామా? ఏమైనా

మాత్ర మేమి? మాజనకసోదరపుత్రులలో వకనికి ఆనెల ఉపనయనం. వాళ్లు చాల పేదరికంలో వున్నారు. ఏదో కాస్త సహాయం చేయాలిసిం దని నన్ను బతిమాలారు. నావద్ద నేముంది? 'కాస్త'! ఎంతఅయితే కాస్త? నాస్థితిగతులు నేను వాళ్లకు తెలియజేశాను. యాభైలో పడ్డది. మాఆవిడకు తెలిస్తే నన్ను పీక్కుతింటుందేమో అని దడిశాను. కాని అంతమాత్రానికే భార్యకు వెరచే వాణ్ణికాను నేను. చెప్పకుండడానికి దొంగతనమా? చెప్పాను. నాయెదుట నేమీ అనలేదు. తానే ఆకట్నం తీసుకపోయి చెల్లించివస్తానన్నది. మరీ సంతోషించాను. ఆనెల అట్లే అయిపోయింది. యాభై వాళ్లకుపోతే యింక మిగిలిందేముంది? ఇల్లు గడవడానికి ఆనెల కొంచె మప్పు చేయవలసివచ్చింది. ఆఅప్పు ఆమరుచటి నెలతీరిపోయింది. ఆనెల-ఆపైనెల-కూడా మాటీలు కొనలేదు. తిరిగీ ఇన్నాళ్లెన్నుకంపెని! ఇట్లాగా అనుకుంటూ వుండగానే ఆరుమాసాలుగడచిపోయినవి.

ఈసమయానికేమామరదలు-ఆవిడచెల్లెలు-రుక్మిణి మాయిల్లు వచ్చి చేరింది. ఆవిడకు కొంచె మాస్తి వుంది. పిల్లలు లేరు, విభక్తకుటుంబం. భర్త చనిపోయి కొన్నాళ్లే అయినది.

మరదలు మాయిల్లు చేరింది మొదలుకొని మా కాపరం గడవడం మా కంత కష్టంగా తోచలేదు. అట్లని ఆమెద్రవ్యమంతా మేము కర్చుపెట్టేవాళ్లము కాము, కర్చుపెట్టడాని కావిడకూ సంతోషమే కాని మా కక్కరలే దనేవాళ్లము. ఆమె ధనము వచ్చింది వచ్చినట్లే బ్యాంకిలో వేసేవాళ్లము. అట్లాగూ నాకు తెలియకుండా కొంత కర్చుపెట్టేవారే అక్కచెల్లెండ్రు.

కొంతకాలం గడచిపోయింది. మా మరదలికీ నాకూ చను వెక్కువయింది. ఆవిడ కొంచెం చదువుకుంది. మాఆవిడకూడా కొద్దిగా చదువుకున్నదే కాని చెల్లెలంత యెక్కువ కాదు. రుక్మిణికున్న వాచనాశక్తి మా ఆవిడకు లేదు. ఏవిషయంపైనైనా సరే వాదవివాదంలోకి తటాలని దూకేది. బహు కులాసామనిషి, పరిహాసప్రియ. పడుచుతనం మరి! మాఆవిడకూ రుక్మిణికీ ఆరేండ్లు తేడా. అనేకవిషయాలనుగురించి నాకు తీరిక వున్నవేళలలో రుక్మిణితో వాదిస్తూవుంటే - రుక్మిణి నావాదాన్ని ఖండిస్తూవుంటే-నన్ను చిన్నబుచ్చుతూ వుంటే మాఆవిడ ముసిముసినవ్వులు నవ్వుతూవుండేది. ఒకొక్కప్పుడు చెల్లెలికి విషయం అందిస్తూవుండేది. ఈవిధంగా మేము మహానందంతో కాలం వెళ్లబుచ్చుతూన్నాము.

* * * *

ఎంతో సంతోషంతోటి కాలం వెళ్లబుచ్చుతున్నా నెలజీతం వచ్చేసరికి 'ఈనెలైనా నాకు మాటీలు కొనిపెట్టరూ?' మానిందికాదు మాఆవిడ. ఒక్కసారి నాకే జాలి వేసింది. ఎట్లాగైనా యీక కొందా మనుకున్నాను. గాని యెట్లు? ఆరాత్రి ఆవిడ ఆమాట అనేసరికి "అదెట్లా వుంటుందో యేమిటో నాకు చూపందే నా కేమి తెలుస్తుంది?" అని అన్నాను. ఆవిడ కమితానంద మయింది. ఆమాటకే! "ఎల్లప్పుడూ వకటే పరిహాసం' మాటీలంటే తెలీనివాళ్లూ వుంటారా? ఊరకే అడగాలెనని అడుగుతున్నారు!" అని అన్నది.

"నిజంగానేసుమా! నాకు తెలీదు. ఆపేరున్న నగనే నెక్కడా చూడలేదు. చూస్తే చెబుతా" నన్నాను.

"అట్లాగైతే రేపు తెచ్చి చూపుతా" నన్నది.

ఆరాత్రి అంతా సుఖస్వప్నాల్లో వుండిపోయిందో, కాక, మాటీలు తనకు లభించినట్లే తలచుకుని నిద్రపోలేదో, యేమో గాని, తెల్లవారీ తెల్లవారక ముందే, త్వరగా కాఫీపని చేసింది. ఆనా డాదివారం. నేనూ తీరికగా వున్నాను. కాఫీ లయినతర్వాత యెక్కడికో వెళ్లిపోయింది మాఆవిడ. అర్థగంటసేపటి కింటికి వచ్చింది. "ఇదుగో మాటీలు తెచ్చా" నని చెబుతూ నాచేతి కిచ్చింది! చూచాను.

"ఇదేనా మాటీలు? ఏదో బ్రహ్మాండమనుకున్నాను. దీనిపేరు నంపసరం కాదా? మనవాళ్లు పూర్వా పెట్టుకునేవాళ్లే."

"అవును. ఆరకం పోయింది—"

"రకం పోవడ మేమిటి! రక మంతా వకటే. అది కొంచెం మోటుగా వుండేది. ఇది కొంచెం నాజూకుగా వుంది. దాన్ని వాళు చంపసరం అనేవారు. ఇప్పుడు

"రా సమయానికే వచ్చావు ఔను, రుక్కు అన్నట్లు ఇది హాంగనర్నమెంటు. పద్నాలుగణాలే కాకపోతే సేవింగ్స్ బ్యాంకిలో ఆరువందలు చేరినమార్గమేది?" అని మాఆవిడ అన్నది.

"ఇప్పుడు తెలిసింది. రూపాయ మార్చినప్పుడెల్లా రెండణాలు.

"ఔను. నలభై రెండణాలెళ్లలు బ్యాంకికి పోయ్యేవి? ఇప్పుడు బ్యాంకికి బదులుగా రెండణాలగవై- ఇంక కొంచెం మనం కలిపి మాటీలవాళ్ల కిద్దాం—"

"సరే. బాగున్నది. ఈ రాబోయేనెల యేదో తెలుసునా? అక్టోబర్-ఇన్స్యూరెన్స్—"

మాఆవిడకు మహాగ్రహంకలిగింది. చటాలని వెళ్లిపోయింది. ఆ ఆలోచన అంతటితో ముగిసింది.

ఆనాడాదివారంకావడం నేనింట్లోనే వుండడం. మాఆవిడ అలిగి నాతో మాట్లాడకుండా వుండడం! ఎన్నోసార్లు పలకరించినాను. చిట్లింపుమొహమే. నిష్ఠూరపుమాటలే. కాబట్టి ఆవిడ రోజూ నాకు చేసేఉపచారాలన్నీ పాపం! రుక్మిణి చేయవలసివచ్చింది. స్నానానికి నీళ్లివ్వడం భోజనానికి పీట విస్తళ్లు వేయడం అది కావాలెనా బావా ఇది కావాలెనా బావా అని అడగడం. కాఫీ ఫలాహారాలు ఇవ్వడం అన్నీ రుక్మిణి చేసింది.

మా రుక్మిణికి పాపం! మంచి యౌవనంలోనె వైధవ్యం సంభవించింది. ఆమెకు పద్దెనిమిదేండ్లుంటవో లేదో అంతే. మంచిచక్కనిది. నిమ్మపండు చాయగా వుండేది. అవయవాలన్నీ పుష్టిగా వుండేవి. ఆభరణాలన్నీ తీసివేసింది. మంచిబట్టలు కట్టమానేసింది. అన్నివిధాలా ఆ పేరుకు తగ్గట్లే వుంది కాని నక్కటి మాత్రం కాలేదు. అది కావాలెనని కొందరు పట్టుపట్టారు. మమ్మల్ని బహిష్కరిస్తామని ఊళ్లో పెద్దలు బెదరించారు. ఏమైనా సరే అది నాకిష్టం లేదు. ఏదో శాస్త్రంలో వున్నదట. వెంట్రుకలుండే విధవల తలమీదనుంచి నీళ్లు దేహంమీదికి పారితే మహాఘోరమైన పాతకమని. మమ్మల్ని బహిష్కరిస్తామని కొందరు బెదరించేసరికి రుక్మిణి మెల్లగా సమ్మతించి సిద్ధపడ్డది. అప్పుడు నేను 'రుక్మిణీ! బారెడుగాడుగున్నా అదే పేరు-చిన్నముక్కలున్నా అదే పేరు. కాబట్టి తిరిగి ఆముక్కలు మొలవకుండానే వుంటే ఆపనికి నేనూ వప్పుకుంటాను. అప్పటికీ జరగకు కాబట్టి నీ వాలాంటి పిచ్చిచేష్టలు చేయకు. మతగురువులు అడిగినా యిదే అడుగుతాను తిరిగొండ వెంకమాంబను ఏమి చేయగలిగారు?" అని నిర్ణయంగా చెప్పేశాను. ఎవరడిగినా అదే మాట చెప్పేవాణ్ని కాబట్టి రుక్మిణి ఆ పక్కపనిమాత్రం చేయలేదు. రోజూ తల దువ్వుకుని బర్మ్మసుడి గాన్ని జారుముడి గాని, వేసుకునేది. ఇప్పుడిప్పుడు మా బలవంతాన మంచిబట్టలు కట్టుంది. సొమ్ములు లేకపోయినా, వైధవ్యం మొహాన తాండవమాడుతున్నా, ఆమె మహా కులాసాగా వుండేది. మా యింట్లో యేదో దేవతాకాంత వాసంచేస్తూవున్నదనుకునేవాళ్లం నేనూ, నామె అక్కయ్య. కాని, దేవతాకన్యలకైనా అలభ్యమైన సౌందర్యంగల యీమెకు యీ ప్రాయంలోనే వైధవ్యదుఃఖం కలిగించినాడుకదా దైవం అని ఆమెను చూచినప్పుడెల్లా చింతిస్తూవుండేవాళ్లం.

రుక్మిణికీ నాకూ చనవు నానాటికీ వృద్ధిఅయింది. మాచర్చ నానావిషయాలనుగురించి వుండేది. అందులో ముఖ్యంగా పురాణాలసంబంధం. ఆమెకు శ్రీకృష్ణకర్ణామృతం, శ్రీరామకర్ణామృతం, శ్రీశివానందలహరీ, భజగోవిందశ్లోకాలు అంటే మహాప్రీతి. ఇవన్నీ ఆమెకు కంఠోపాఠం. ఆమె కంఠస్వరం కిన్నెరలకంఠస్వరాన్ని మించివుండేది. నాకు తీరికకలిగినప్పుడూ, అలసివున్నప్పుడూ, ఆమెచేత శ్లోకాలు పాడించి వినేవాణ్ణి. ఆమధుర స్వరంతో, ఆశ్లోకభావాలతో లీనమయ్యేవాణ్ణి. వాదనలో వొక్కొక్కప్పుడు ఆవిడ నాకు క్రిందిచేయి యైనప్పుడు ఆమెఅక్కయ్య ఆవిడపక్షమవలంబించేది వాళ్ల అక్కయ్యకూ నాకూ నేదైన చర్చకలిగితే రుక్మిణి నాపక్షమే పలికేది. మాలో నేదైనా కలహం-అలుకూ-కలిగిందా, రుక్మిణి నాపక్షంలో వుండేది. అక్కయ్యను తగు మాదిరిగా ఉపదేశించేసేది. ఈవిధంగా ఇంకా ననేకవిధాలా మాయిల్లంటే నాకు స్వర్గంగా వుండేది. పగలు ఆఫీసులో పడేశ్రమ అంతా యింటికి వచ్చిన అర్ధగంటలోనే తీరిపోయేది.

ఒక్కనాడు నే నాఫీసునుంచి యింటికి వస్తూ, పదిగజాలదూరంలో వున్నాను. గంగాభాగీరథీసమానురాలైన రాజ్యలక్ష్మమ్మగారు మాయింట్లోనుంచి బయటికి రావడం చూచాను. ఆక్షణమే నా కొకవిధమైన మనోవికారం కలిగింది.

ఈరాజ్యలక్ష్మమ్మ అరవై అరవైనాలు గేండ్ల వృద్ధ. ఏనుగున్నంత మనిషి. చండికాస్వరూపం. ఈమెవూరికంతా "పెద్దమ్మ". ఆబాలగోపాలమూ పెద్దమ్మా అనే పిలిచేవాళ్లం. ఊళ్లో యేయింట్లో నే విశేషమైనా వంటకీమె తయార్. ఆమె చెప్పిందే వేదం. నోటిదురుసు, నోరుతెరిచిందా ఆమెముందెవ్వరూ నాగరు. ఆమె అడుగుపెట్టినచోటు కలహం పుట్టకుండా వుండదు. కాబట్టి వూళ్లో చుట్టుపట్ల నాలుగామడలో నీమె పేరెవ్వరికీ తెలీదు. గయ్యాళిగౌరమ్మ అంటే తెలుస్తుంది. ఈమెచరిత్ర చాలావున్నది. కాని అవన్నీ మన కెందుకు?

ఈమె మాయింట్లోనుంచి బయటికి రావడంచూచి నే నడలిపోయినాను. కలహబీజ మేదో నాటిం దనుకున్నాను. ఈమె మాయింటికి వచ్చేది కాదు. కాని యీపూట యెందుకొచ్చిందో?

ఇంట్లోకి వెళ్లాను. మాఆవిడ కాళ్లూచేతులు కడుక్కోవడానికి నాకునీళ్లిచ్చింది. వేడివేడి 'టీ' తెచ్చింది. ఉల్లిగడ్డ బజ్జీలు (పకోడీలు) ప్లేటులో పెట్టింది. అంతే గాని మొహాన మామూలు చిఱునవ్వు లేదు. మామూలు కుశలప్రశ్నలు లేవు. రోజూవుండే కులాసా లేదు. ఏదో మెషిన్‌వలె సినీమాలో బొమ్మలాగ పనులు చేస్తుంది. రుక్మిణి యెక్కడా కనబడలేదు. మాఆవిడప్రవర్తనాలు చిత్రంగా వున్నవి. ఏమికారణం? "పెద్దమ్మ వచ్చిపోయినందున ఫలితమా యిది? ఉండదు. మాటలు కొనలేదని కోపం-. జీతం వచ్చేరోజు సమీపిస్తున్నదిగా!" అని అనుకున్నాను.

కొంతసేపటికి రుక్మిణి యింటికి వచ్చింది. నేనింటి ముందరి వసారాలో కుర్చీలో పడుకుని సిగరెట్ కాలుస్తూ అంతకు పదిపదేను రోజుల క్రిందట వచ్చిన 'భా ర తి' పుటలు తిప్పుతూ వున్నాను. రుక్మిణి యింటికి వస్తూవుడగనే నన్ను చూచి చిరునవ్వు నవ్వింది. నేనూ నవ్వాను. ఆసమయంలోనె మా ఆవిడ కాఫీకప్ తీసుకపోవడానికి వసారాకు వచ్చింది. ఏమయిందో యేమో తనలోనె సణుక్కుంది. మహాకోపంతో వెళ్లిపోయింది. అది మొదలు ఆవిడ ప్రవర్తనలో యేదో మార్పు కనబడసాగింది. ఈనడుమ మాటీలమాటే ఆవిడ యెత్తడం మానేసింది. పదిపిలుపులు నేను పిలిస్తే యెదటికి వచ్చి నిలిచేది కాని పలికేది కాదు. ఏదైనా అడిగితే సరిఅయినజవాబు చెప్పేది కాదు. ఈకోపం ఈతాపం- ఈసంతాపం-ఈచురచుర చూపులు-ఇవన్నీ దేనికి? మాటీలు కొనలేదనే!

నాలుగైదురోజులు మామూలుగానే గడచిపోయినవి. మాపరవలు ఇప్పుడు తెల్లని సైనుచీరెలు మానేసి మాబలవంతాన రంగురంగులచీరలు కట్టేది. అన్నివిధాలా ఒక్కనుదుటికుంకుమతప్ప సభర్తృకవలె వుండేది. ఒక్కొక్కప్పుడు నొక్కొక్కవింతమాదిరిగ కనబడేది. ఒకరోజుసాయంత్రం నే నింటికి వచ్చేసరికి మా ఆవిడ యింట్లో లేదు. ఆరోజు నే నొక్కగంట ముందుగా వచ్చాను. రుక్మిణి నాకు ఫలాహారం టీ తెచ్చి యిచ్చింది. "మీ అక్కయ్య యేదమ్మా?" అని అడిగాను.

"పార్వతమ్మగారికూతురు సమర్తాడింది. పసుపుకుంకుమ పుచ్చుకోవడానికి పిలిచారు. అక్కడికి వెళ్లింది"

"ఎంతసేపైంది?"

"ఇంతకుముందే పోయింది. ఇంక గంటసేపటికి గాని రాదు."

"నిలిచే మాట్లాడతా వేమి? కూర్చోవమ్మా రోజూ నిన్నడుగుదామనుకుంటాను గాని యేదుకా అని వూరుకుంటాను. ఇప్పుడు సమయం దొరికింది కాబట్టి అడుగుతాను—"

"ఏమిటిది బావా?"

"మరేమీ లేదు. మీఅక్కయ్యలో యీమధ్య మార్పేమైనా నీకు కనబడుతుందా?"

"అంటే?"

"నడవడికలో ఆవిడ పూర్వంవలె లేదు. సరిగా మాట్లాడదు. మాట్లాడితే యేవో సూటిపోటీగా అంటుంది. పదిసార్లు పిలిచినా పలకదు. మునుపటి ఆసంతోషం

ఆశానందం లేదు. మనచర్యలలో ప్రవేశించడం లేదు. ఒక్కతే యెప్పుడూ యేదో పనిలో మునిగివుంటుంది. ఎటుచూచినా చాలాభేదం కనబడుతూవుంది. దీనికి కారణం నీకు తెలుసునేమో అని "

"ఏమి కారణం వుంటుంది బావా? మాటీలు కొనలేదనే కాబోలు. పోనీండి కొనిపెడ్తురూ——"

"అమ్మాయీ, కొనిపెట్ట నన్నానా? నీవూ చూస్తూనేవున్నావు కాదా. నేనేమైనా ద్రవ్యం చేతిలో వుంచుకుని వంచనచేస్తున్నానా? అన్నీ మీరే జరుపుతున్నారుకదా. కాకపోతే నాసొంతకర్చు కాఫీ, సిగరెట్లు——"

"ఆఁ, దాని కేమి లెండి. ఇందు కొక్క ఉపాయం నేజెబుతాను. మీరు కోప్పడరుగదా——"

"లేదు-చెప్పు——"

"రేపటిరోజున కమసాలి రత్నాచారికి ఆర్డరిచ్చి వేయండి. వారంరోజుల్లో తయారేస్తాడు. ఈలోపుగా నావడ్డీతాలూకు రెండువందలు——"

"ఛట్-అమాటనకు——"

"కోప్పడకండి, బావగారూ, నిదానంగా వినరూ——"

"ఆపని చేయాలెనంటే యిదివరలోనె యెప్పుడో చేసివుందును. కాని అది నా కిష్టం లేదు."

"నిజమే. మీ కిష్టం లేదు. అది నాకు తెలుసును. కాని, వినండి, రెండువందలు వడ్డీతాలూకు పైకం వస్తుంది కదా అందులో వాడి కిచ్చివేదాం. నెలకు పది యివ్వడానికి అక్కయ్య వప్పుకుందికదా - వాడి కిచ్చేది నాకే యిత్తురుగాని - బావా, కన్నతలిదండ్రుల వలె అక్కయ్య మీరూ నన్ను ప్రేమిస్తున్నారే - ఆదరిస్తున్నారే! సంతోషంగా నా అంతట నేను ఒక్కవందయాభై మా అక్కయ్య కిస్తే-ఇచ్చిస్తే తప్పే! - ఒక్క చిన్నసగ చేయించి యిస్తే తప్పా బావా? నాకు మాత్ర మెవరున్నారు? నే నెవరికి పెట్టాలె? అక్కయ్య పరాయిమనిషి కాదుకదా. మనవసంతమే మీకైనా నాకైనా బిడ్డడు. వాడిదే యీసొమ్మంతా - కొడుకు సొమ్ముకు తల్లి స్వతంత్రురాలు కాదా? బావా, నా యీకోర్కె మీరు చెల్లించకపోతే-నాయీచిన్నిమనవు మీరు మన్నించకపోతే—నా కెంతదుఃఖం కలుగుతుందో——" అని అంటూ రుక్మిణి కండ్లవెంట నీరు కార్చింది.

నాకు మనసులో నేమాత్రమూ నామెసొమ్ము వాడుకోవడ మిష్టం లేదు. రుక్మిణి చాలా చిన్నబుచ్చుకున్నది. నే నొప్పుకొనకపోతే రుక్మిణిని తిరస్కరించినవాణ్ణి అవుతాను. ఒప్పుకుంటే లోకాపవాదం! ఏమి చేయాలె; ఆలోచనలో పడిపోయినాను. ఏదైనా సరే నేను పూర్ణంగా విచారించి సాధకబాధకాలరసి, నాకు మనస్సమ్మతమైతేనే పూనుకుంటాను. కొంచె మాలోచించి నేను

"అమ్మాయీ, తల్లిదండ్రులవలె నిన్ను మేము ప్రేమిస్తూ ఆదరిస్తున్నామన్నావు. అందుకు ప్రతిఫలంగా——" అని అంటూవుండగా,

"ప్రతిఫలం కాదు బావా, కృతజ్ఞతా——" అని అన్నది రుక్మిణి.

"చాలుచాలు! కృతజ్ఞతా! ఋణమూ!——"

"బావా ఆగ్రహించవద్దు. నామాట పూర్తిగా వినండి. బిడ్డలవల్ల తల్లిదండ్రులు ——"

"ఆమాట వేరు. కొడుకులవల్ల తలిదండ్రులు సహాయం కోరవచ్చు. కాని నీవు ఆడుపడుచవు. లోకాప-"

"బావా, బావా, లోకాపవాదానికి ఇప్పుడు లోకానికేవరు చెప్పబోయినారు? పోనీండి—లోకాపవాద మనడానికి మీరేమి నాసొమ్ము అపహరించడం లేదుకదా. మీమాటకే వస్తాను. లోకాపవాదానికి మన మెంత వెరుస్తున్నాము! లోకమంటే నేమి? అటూయిటూ కూడా అంటుంది. అందర్ని సంతోషపెట్టడం మన తరమేనా? 'లోకులను మాయ మాటలు కలవా?' అన్నారు. అంత యెందుకు, నాస్వంతవిషయంలో మీ రెంత స్వార్థత్యాగం చేసివున్నారో నాకు తెలీదా? ఎటూ 'నా' అన్నవారు లేని యీస్థితిలో మీరూ అక్కయ్య నన్ను కడుపులో దాచుకోలేదా? మొన్న నాకు స్ఫోటకం పోసినప్పుడు రేయింబవళ్లు మీరూ అక్కయ్యా నాపక్క విడిచి కదలారా? లోక మంతా నామూలాన

మిమ్మల్ని బహిష్కరిస్తామని బెదరించినప్పు డెంత గుండెధైర్యం చూపారు మీరు? బావా, మీరు వే యనండి లక్ష అనండి మా అక్కయ్యకు నే నొక్క చిన్న నగ—"

"అమ్మాయీ, నీసొమ్ము కర్చుపెట్టడం—"

"మీ కిష్టం లేదు. నాకు తెలుసును. నేనే కర్చు పెడతాను. మిమ్మెవ్వ రడగ వచ్చారు? మీ రూరికే 'ఆఁ' అంటే చాలు."

"ఇంక నిన్నేమనాలెనో—"

"ఏమీ అనవద్దు. ఎప్పటివలెనే 'పిచ్చిపిల్లా' అనండి."

రుక్మిణిపట్టుదల వాదన నన్నాలోచనలో ముంచి వేసింది. ఆలోచించుకున్నాను. రుక్మిణిని సంతోషపెట్టడం నాకు తప్పింది కాదు. 'ఏక్ మార్ దో తుకడే'? మాఆవిడకు మాటేలు కొనడమూ నాకు తప్పింది కాదు.

"అయితే, రుక్మిణీ, తిరిగి మా వద్ద నీ వాగ్వ్యం పుచ్చుకునే దైతే—"

"అట్లాగే కానియ్యండి. వీలైనప్పుడు కొంచెం కొంచెంగా యిత్తురుగాని—"

రుక్మిణి కప్పుడు మహానంద మయింది. ఆమె ఆనందం చూచి నాకూ మహదానంద మయింది. కొంచె మాగకుండే రుక్మిణి "బావగారూ, ఇప్పుడే అక్కయ్యతో నేమీ చెప్పకుండా అన్నీ సిద్ధం చేసి ఒక్కసారిగా ఆమెను ఆశ్చర్యంలో ముంచెద్దామా?" అన్నది. సరే నన్నాను. నాకూ చేదే అలవాటు. ఏదైనా కావాలె నంటే తెచ్చిపెట్టమని లేదనేవాణ్ణి. ఆవిడ విసికేది. కోపించేది. రుసరుసలాడేది. ఆఖరుకు కన్నీళ్లు కారుస్తూ కూర్చునేది. నిజంగా చీటికిమాటికీ, కన్నీళ్లు కార్చేవాళ్లని చూస్తే నాకు మాకోపం. భగ్గున మండేవాణ్ని! మాఆవిడ కన్నీళ్లు కార్చిందా బ్రహ్మాండమంతా తల్లక్రిందులు చేసేవాణ్ని. ఆఖరుకు మంచితనంమీద తెచ్చిన వస్తు విచ్చేవాణ్ని. కాబట్టి యిప్పుడు రుక్మిణి ఆలోచన నాకు నచ్చింది. ఈవిధంగా మేము మాట్లాడుకుని రేపు రత్నాచారికి ఆర్డరివ్వ నిశ్చయించుకున్నాము. రుక్మిణి తనలో నేమో అనుకుని గట్టిగా నవ్వుతూ లోపలికి వెళ్లుతూ ఉంది; మా ఆవిడ యింటికి వచ్చింది.

నేనేమీ యెరగనట్లు తలవంచుకున్నాను. మా ఆవిడ లోనికివస్తూ చురచురచూపులు నావైపున ప్రసరింపజేసింది. కాళ్లు నేలకు దబాదబా కొట్టుకుంటూ వక్కవిసురుతో లోపలికి వెళ్లింది. నాకు నవ్వువచ్చింది. "ఇంకెన్నాళ్లు లే యీకోపం" అని అనుకున్నాను.


నానాటికీ మాఆవిడకోపం మహోగ్ర రూపం దాల్చసాగింది. నన్ను చూచినప్పుడెల్లా యేమో అస్ఫుటంగా అస్పష్టంగా సగ మాత్మగతంగా సణిగేది. అనంతరం నాలుగైదురోజులకు నాతో బొత్తిగా మాట్లాట్టమే మానేసింది. నాకు మనసులో వకవిధమైన ఆనందమే! ఆనాటినుంచీ రుక్మిణికీ నాకూ గుసగుస లెక్కువఅయినవి. ఏనాటిసంగతు లానాడు రుక్మిణి కేకాంతంలో చెప్పేవాణ్ణి! మాఆవిడ వినకూడదుగా! తరుచు రుక్మిణీ నేనూ రహస్యంగా మాట్లాడుకునేవాళ్లము. రుక్మిణిమొహం నన్ను చూడడంతోనే కళకళలాడేది. రహస్యం మాట్లాట్టానికి వీలు చిక్కనప్పుడు మాకండ్లే రహస్యం చెప్పుకునేవి. ఈ విధంగా వారంరోజులు మాకు-రుక్మిణికీ నాకూ దిన మొక్కగడియగా జరిగిపోయింది. మా ఆవిడ సంతాపాగ్నిలో భగ్గున మండిపోతూవుంది. దినదినమూ క్షీణిస్తున్నది. "ఇంకెన్నాళ్లులే యీకోపం!"

ఈలోపుగా వకనాటిసాయింత్రం నే నాఫీసునుంచి యింటికి వస్తూవున్నాను ఆనా డాలస్యమైంది. రత్నాచారితో మాట్లాడి వస్తున్నాను. వేణుగోపాలస్వామిదేవాలయందగ్గరికి వచ్చేసరికి మారుక్మిణి దేవాలయంలోనుంచి యింటికి వస్తూవుంది ఇద్దరమూ కలుసుకున్నాము. ఆనాడు రత్నాచారి యెంతవరకు తయారుచేశాడో చెప్పుతూ వస్తున్నాను. పెద్దమ్మ యెక్కడికో పోతూ మమ్మల్ని చూచి తనతోనున్న యింకొకావిడతో నేమో చెప్పింది. మాకు వినబడలేదు. కాని, మమ్మల్ని గురించే అని మాత్రం వాళ్ల చూపులవల్ల మాకు తెలిసింది. ఆమరసటినాడు మా ఆవిడా పెద్దమ్మా మంచినీళ్ల బావివద్ద నేమో గంటసేపు మాట్లాడారట— తర్వాత నాకు తెలిసింది!

వారంరోజులు గడచినవి. ఇప్పటికి వారంపదిరోజులనుంచే మాఆవిడకూ నాకూ మాటలు లేవు కదా! ఇప్పుడు తరుచుగా నాయెదుటికైనా రావడం మానే

సింది. నాకు అన్నం పెట్టడం మొదలైనపను లన్నీ రుక్మిణే. మా ఆవిడ రెండు మెతుకులు తింటుందో తినదో గదిలో చేరి మంచమ్మీద పడేది.

ఆతర్వాత రెండు మూడు రోజులకు నే నాఫీసు నుంచి మామూలువేళ కింటికి వచ్చాను. మా ఆవిడ యింట్లో వుండలేదు. రుక్మిణిని పిలిచాను. రుక్మిణి తనగదిలో వుంది. నే నక్కడికి పోయినాను. "మీ అక్కయ్య యెక్కడమ్మా?" అని అడిగాను. "వేణుగోపాలస్వామి గుడికి వెళ్లింది" అని రుక్మిణి అన్నది. అక్కడే కూర్చు న్నాను, రుక్మిణి ఫలాహారం టీ తెచ్చి యిచ్చింది. మేము మాట్లాడుతూ వున్నాము రుక్మిణి మహానందంతో గట్టిగా నవ్వింది. మా ఆవిడ గదిగుమ్మందగ్గ నిలబడ్డది. నేను



చూచేసరికి మహాకోపంతో "మనుష్యులకు జ్ఞానమైనా వుండాలె-సిగ్గైనా వుండాలె! ఛీ! ఎందు కీపాడుజన్మ-" అని గట్టిగా అంటూ తనగదిలోకి పోయి తలుపు మూసుకున్నది. మే మిద్దరమూ దిగాలుపోయినాము! "ఇం కెంతసేపులే యీకోపం!" అని అనుకుంటూ రత్నాచారికోస మెదురుచూస్తున్నాను. అంతలో మా వసంతం వచ్చి "నాన్నా అమ్మ-ఆఁ-నాన్నా-అమ్మ-ఏడుస్తూవుంది-ఎందుకమ్మా అంటే చెప్పదు - నాన్నా, నువ్వు రావు?" అని యేడ్పుమొహం పెట్టి నన్ను లాగాడు. నేనూ వాడివెంట పోయినాను. మా ఆవిడ పడుకున్న మంచంమీద ఆవిడపక్కలో కూర్చున్నాను. నన్ను చూచి ఆవిడ ఆవలమొహ మయింది. ఇటు తిప్పితే బిగ బిగుసుకుంది! ఎన్నివిధాలో పలకరించాను.

"మనుష్యజన్మ మెత్తితే సరిపోతుందా? కొంచె మైనా సిగ్గూ మర్యాదా వుండాలెనా? పుట్టేడు పుస్త కాలు చదవడంతోటే సరిపోయిం దనుకుంటారు. లోకం మొహాన ఉమ్మేస్తున్నా "లెక్కా జమా?" అని సాగించింది.

నా కేమీ తోచలేదు. "ఏమిటిదీ 'లెక్చరు?' లోకం ఎవరి మొహాన ఉమ్మేస్తుంది? వాళ్ల యబ్బసొ మ్మేమైనా మింగామా? ఎందుకు వచ్చింది యివన్నీ?—"


"ఎందుకు అని అడగడ మెందుకు? పిల్లి కండ్లుమూసుకుని పాలు తాగుతూ తన్నెవరూ చూడలే దనుకుంటుంది. అంత తెలివితక్కువవాళ్లిక్కడ యెవ్వరూ లేరు. ఇంతకూ మిమ్మన్న అవసర మేముంది? నేనే చేసుకున్నాను. నేనే అనుభవిస్తు న్నాను కొంపకు నేనే తిప్పలు తెచ్చు కున్నాను. నేనేమో అనుకున్నాను. అదేమో అయింది. పెద్దమ్మ నాకండ్లు తెరచేవరకూ కండ్లు మూసుకునే వుంటిని. ఆనక మీవ్యవహారాలు కనిపెడుతూ వు న్నాను. సాగించండి, ఇంకా కానివ్వండి, ఇప్పుడేనా యిక్కడికి వచ్చిం దెందుకు? నన్నోదార్చడానికా ఉడికించడానికా, లెండి లెండి, ఇక్కడ మీ కేమాత్ర మానందం కూడా దొరకదు.— నా మొహాన ముడతలుపడ్డవి. నా చేతులు వాడిపోయి నవి, నా కాళ్లు సన్నగిలిపోయినవి, నా కండ్లలోని తేజం నశించింది. నా బుగ్గలమీద గులాబీ చాయ కందిపోయింది- ముసలిదానైనాను- ఎందు కిక్కడ రావడం? నన్ను చూస్తే గిట్ట కొచ్చింది!—"

"ఏమిటిదీ—"

"ఏమీ లేదు, ఏముంది? ఏమీ లేదు. అదుగోమీ మీ ప్రియురాలు చక్కనిచుక్క. గుండు మొగముది. గుండ్రని లేతచేతులది"

"ఎవరు?"

"ఎవరా? కనుక్కో లేరూ? తెలీదూ? ఇంక నే చెప్పాలేనా? పోనివ్వండి చెబుతా. నాకేమి భయం? ఇంతకొచ్చింది ఇంకెంతకురాదు? ఆకాస్తపనీ నెరవేర్చేసి



నన్ను చూచి ఆవిడ ఆనలమొహం వయింది. ఇటు త్రిప్పినా బిర్రబిగుసుకుంది!
ఎన్ని విధాలో పలకరించాను.

వుంటే యింత కొందుకువస్తుంది. పెద్దమ్మ పదేపదే "జాగ్రతసుమీ నీకొంపకూలుతుంది కూలిస్తుంది అని చెప్పనే చెప్పింది. నేనే"

"పెద్దమ్మా? ఏమి చెప్పింది? ఎప్పుడూ?" అని నేను గాభరాపడి అడిగాను. ఇదేమాడంబరం!అట్టహాసం! నా ఊహ మెరుపు మెరిసినట్లు మెరిసింది! ఇదేమా! ఇంత అన్యాయమా! అని అనుకున్నాను.

"ఏమి చెప్పిందా? నీకొంపకు తిప్పలు నీవే తెచ్చుకున్నావు. పసుచుపిల్ల. మంచి యౌవనంలో వుంది. కొద్దికాలం కాపరం చేసినపిల్ల. పుట్టింది పుట్టినట్లే వున్న పిల్లైతే పట్టగలంగాని ఈలాంటివాళ్లను పట్టలేము. ఆకాస్తపనీ చేసేశి పోయిన్తర్వాత పడేస్తే బాగుంటుంది. అందుకు మీ రొప్పుకోవడంలేదు చెల్లాలని నమ్ముతున్నావు. నమ్మవద్దు నమ్మవద్దు'అని యింకా యేమేమో చెప్పింది"

"చాలించు"

"చాలించే దేమిటి? అన్నీ నిజంగానే జరిగినవి. జరుగుతూ వున్నవి. ఆహాహా: ఏమివయ్యారం! ఏమా ఓర చూపులు! ఏమా గుసగుసలు- పకపకలూ- ఛూ! అసహ్యం! నిజమే. ఆకాస్తపనీచేసి వికార్యంచేసిపోయ్యి చెంత పడేసి వున్నట్లయితే—"

"వ్యవహారం మించిపోతూవున్నదే. నీ వెవరినిగురించి యీలాటిమాటలంటున్నావో—"

"ఎవరినిగురించి అయితే నేమి? చెల్లెలయితేమాత్ర మేమి? నాపంచలో చేరి, నా చేతిమీదుగా తిని నాకొంపే—"

నే నావిడనోరు నొక్కాను. నా చేయి చినలించుకుంది. ఏమో అనవచ్చింది. అంతలో నే నన్నాను:—

"ఇదుగో విను. నీమీద ప్రేమ నాకు తగ్గిం దనుకున్నావు. పట్టిభ్రమ. పిచ్చిలో పడ్డావు. నీచెల్లెలు నిర్దోషురాలు—"

"అయితే దోషమంతా మీదే—"

"నాలోనూ దోషం లేదు—"

"ఔను. మీరిద్దరూ నిర్దోషులే. మిమ్మల్నిద్దర్నీ పక్కయింట్లో ఉంచి, మీ కిద్దరికీ అంతచనువు కలిగేవరకూ నే నూరకున్నది నాదే దోషం—"

"అనవసరంగా వకళ్లను దూషించవద్దు. మన ముగ్గిరిలోనూ దోష మేమాత్రమూ లేదు. లేనిపోనివి కల్పించి ఊహించి నీచెవుల నింపిన ఆపెద్దమ్మదే దోషం. విన్నావుం విన్నదానవు పరీక్షించాలె."

"ఇం, అదీ అయింది. పరీక్షించందే నే నొకళ్ల నేమీ అనను. ఆనాడు పార్వతమ్మగారి యింటికి నేను పోయినప్పుడు మీ రెట్లావున్నారో- మొన్న మీరిద్దరూ కలిసి బయటినుంచి యింటికి రావడ మెరగనా,- మీ గుసగుసలూ - పాశుగహాస్యాలూ దొంగచూపులూ ఆవిడ రకరకాలచీరెలూ, జాకెట్లూ, వయ్యారం వలుకూ నేను వినలేదా చూడలేదా? ఈనాడు మీ రిద్దరూ గదిలో—"

"చాలుచాలు - విన్నదంతా చాలును. ముదిరిపోయింది. పోతూవున్నది—"

"అవును – ముదిరేపోయింది – ఇంక ఒక్కటే తక్కువ: మెడకు పుస్తె ఒక్కటే తక్కువ – నుదుట కుంకుమ ఒక్కటే తక్కువ: అదికూడా కానిచ్చేసేయండి– వీరేశలింగంపంతులుగారి—"

"అందులో తప్పేముంది గాని–అదికాదు నే నన వచ్చింది. నామాటలు పూర్తిగా వినుము మరింతగా నీవు అనుమానిస్తున్నావు. నీమీద ప్రేమ నా కేమాత్రమూ తగ్గలేదు. నీవేనా—"

"చాలించండి మోహమిచ్చకాలు—"

"ఇచ్చకం కాదు. యథార్థం పలుకుతాను. ముఖస్తోత్రం చేయడం నావల్ల కాదు. నేను భట్రాజును గాను–నిన్నేమీ యాచించేటందుకు నేను రాలేదు—"

"ఔను నావల్ల మీ కెప్పుడేమి కావాలసివుంటుంది? నేను ముసలి—"

"ఔను–నీవల్ల నా కిప్పుడేమీ కొత్తగా కావలసింది లేదు. నేను యాచించ నవసరము లేదు—"

"చాలు మీయెగతాళి—"

"ఆఁ–ఉండు–చాలిస్తాను. నీముఖం ముడతలుపడ్డ దెందుకో నాకు తెలుసును. నీచేతు లెందుకు కుష్కించినవో నాకు తెలుసును. కాళ్లెందుకు సన్నగిల్లినవో నాకు తెలియకపోలేదు. అవన్నీ పూర్వ మెట్లా వుండేవో నాకు తెలుసును. కాని నీమొహం ముడతలు పడ్డవని నీమీద నాప్రేమ ముడతలు పడలేదు. చేతులు కుష్కించినవని నాప్రేమ కుష్కించలేదు. నీకాళ్లు సన్నగిల్లినవని నాప్రేమ సన్నగిల్లలేదు. యథార్థం పలుకుతాను. నిష్ఠూరమైతే భయపడను. నీమనసులో నింతింత ఊహా, ఇంత అనుమానం, ఇంత మత్సరం ఉండేది నే నెరగను. ఇంతకోపమూ నీకు మాటీలు కొనిపెట్టలేదనే అని అనుకున్నాను. అనవసరంగా, అన్యాయంగా పెద్దమ్మ మాటలు విని—"

"సరే, నేను చూచినవో? నాకు కండ్లు పోయినవా?"

"మతి పోయినప్పుడు కండ్లూ కనబడవు. కనబడినా మనల్ని మనకండ్లుకూడా మోసం చేస్తవి. అయినా నీవు చూచిన దేమిటో చెప్పగలవా?"

"అన్నీ మీ యేకాంతం రహస్యాలూ, ముసిముసి నవ్వులు, ఆతురతలు, ఆపలుకులూ—"

"పిచ్చిదానా, పిచ్చిదానా, అవే నీకండ్లు నిన్ను మోసంచేసినవి. మా ఉద్దేశాలు, మా ఊహలు, మా ఆనందం అన్నిటికీ అపార్థం కల్పించుకున్నావు. నిన్ను నీవే బాధించుకుంటూవున్నావు."

"మరి నన్ను పలకరించకుండా, నాతో నెప్పటి వలె నుండకుండా, నాయెదటనే మీరిద్దరూ నవ్వుతూ ఆడుతూ–ఎకసక్కెలతో—"

"అన్నిటికీ కారణం వేరే—"

"ఆకారణ మేమిటో శలవివ్వరాదూ?—"

"స్వామీ! బందులుగారూ!" అని బయట కేక వినబడ్డది. నే నెవరికోసమని యింతసేపూ నెదురు చూస్తూవుంటినో ఆరత్నాచారి పిలుపే అది.

"స్వామీ–బందులుగారూ."

"ఎవరు?" అన్నాను నేను.

"తలుపండీ—" అన్నాడు.

నేను మాఆవిడతో "పోయి తలుపు తీయి–యెవరో పిలుస్తున్నా" రన్నాను

మాఆవిడ తటాలని లేచిపోయి తలుపు తీసింది. నేను కొంచె మీవలికి వచ్చి నిలిచాను. రత్నాచారి లోనికి వచ్చాడు.

"అమ్మగారు! బందులుగా రెక్కడ వుండారండా?"


"లోప లున్నారు–ఎవరు నీవు?" అని మాఆవిడ అడిగింది.

"చెప్పండా రత్నాచారి మాటీల్ కొండొచ్చినాడని" అని అన్నాడు.

"మాటీలా? ఏమాటీలు? ఎవరికి?" అని మా ఆత్రంతో మాఆవిడ వాణ్ణి అడుగుతూ వుంది. అంతలో నేను బయటికి వచ్చాను. నన్నుచూచి వాడు

"స్వామీ! బందులుగారూ పనివాండు ఇంటికి ఫూడికినాడు. నేనుదా సొందంగ మెరుగుపెట్టేని. ఇప్పుడువా తయారయింది. కొండొస్తిని." అని వచ్చీరాని తెనుగుతో నన్నాడు.

నేను దాన్ని తీసుకుని "రాత్రిపూట యిప్పుడు తూనిక యేమి తెలుస్తుంఁ? ఏదీ రుక్మిణి! రుక్మిణినిరమ్మను" అని మాఆవిడతో నన్నాను.



"మాటేలా? ఏమాటేలు? ఎవరికి?......నన్ను చూచివాడు"

"అయితే నాకెక్కు వస్తాను" అని ఆచారి లేచి యింటికి పోయినాడు. మాఆవిడ వచ్చి "రుక్కు తలుపు తీయలేదు. మారు పలకదు" అని అన్నది. అంత మే మిద్దరమూ కలిసి రుక్మిణివున్న గదికివెళ్లి పదపిలుపులు పిలిస్తే యెట్లో అర్ధగంటసేపటికి తలుపుతీసింది. ఆమె మొగము వాడివుంది. కండ్లెర్రగ చింతనిప్పులవలెవున్నవి. తలవెంట్రుకలు చెదరివున్నవి. తలవంచుకున్నది. ఆవేషంలో భావం నాకప్పుడే తెలిసిపోయింది. నే ననుకున్నట్లే అయింది. "ఒకమాట లావిడ విన్నది. ఇంక నీవే సమాధానం పరచుకోవాలె. దీనికోసమే— ఈమాటేల కోసమే మాగసగసలూ ఆలోచనము. ఇవి నీకు తెలీనీకుండానే చేయించి, వక్కసారిగా తెచ్చి నిన్ను సంతోష సంభ్రమంలో ముంచాలె నని మావుద్దేశం. ఇంకతర్వాత తక్కినవన్నీ నీవే ఆలోచించుకో. రుక్మిణి చెబుతుంది. ప్రస్తుతం సమాధానం చేసి—" అని నేను బయటికి వెళ్లిపోయినాను.

అర్ధగంటసేపటికి మాఆవిడ మాటేలు చెవులకు తగిలించుకుని రుక్మిణి చేతులుపట్టుకుని వసంతమును వంకబెట్టుకుని కళ కళలాడుతూ వున్న ముఖంతో నా యెదుటికి వచ్చి నిలిచింది.

"ఈపూట మా కేమైనా అన్నాహారా లున్నయా, ఈమాటేలు మాటించుకుని కులుకుతూ అక్కచెల్లెండ్రు ఊరంతా బజంత్రీతో చుట్టితిరిగి వస్తారా" అని నవ్వుతూ అన్నాను. మాఆవిడ వొక్కనవ్వు నవ్వింది. ఆనవ్వులో జగమంతా నిండివుంది.

"బావా, మీమాటేలు బంగారంగానూ, యెంతెంత చేసిందండీ!" అని అంటూ రుక్మిణి నవ్వింది.

నేను కృతార్థుణ్ణి అయినాను:

## ప్రణయ గీతము

మండ కామేశం గారు

పాపకలుషితమైన యీప్రాణి మీఁద
హృదయమున జాలిఁ గొనకి యుండెడ
వేఁడివలపునఁ బొంగిన ప్రేమగిసపుఁ [వృగాక్ష!
గలికి కనునీటి చదలేటి యలలఁ దోఁగు
ప్రవిమలాక్షులకైనఁ గన్పడుము స్వామి!
తరుణకేతకీపుష్ప పత్రమ్ములందు
నీమనోజ్ఞాకృతి లిఖించి ప్రేమకుసుమ
దామశతములఁ బూజించి తనివి నసక
సొలసి యెఱుపైన నాకరమ్ములకు నేని
దొరకని మ్మోప్రభూ! నీదు చరణసేవ.

సుగుణగణరమ్య! త్వద్గుణస్తోత్ర పుణ్య
గీతముల సిగ్గు విడిచి యేభీతి లేక
పరమభక్తిని పాడి, పావనతఁ గాంచు,
కోరికల కూరు నాదుచిన్నారి నోరుఁ
ద్రావని మ్మోప్రభూ! నీదు మోవిసుధను.